



# విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 09-06-2023 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 222 పేజీలు : 08 వెల : 1 రూపాయి





# క్లీన్ ఆంధ్రప్రదేశ్ ధ్యేయం

- ఈ-ఆటోలను ప్రారంభించిన సీఎం వైయస్ జగన్
- చెత్త సేకరణకు 36 చిన్న మున్సిపాల్టిలకు 516 ఆటోలు
- రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు
- ఈ ఆటోల డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యత



తాడేపల్లి, **(విజయభాను న్యూస్) :** రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నది సీఎం జగన్ ధృడ సంకల్పం. ఈ లక్ష్యంతో చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండే విద్యుత్తు ఆటోలను (ఈ-ఆటోలను) సీఎం జగన్ జెండా ఊపి ప్రారంభించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా దివంగతనేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు. ఆటోల నిర్వాహణపై డ్రైవర్లను, అధికారులను అడిగి సీఎం జగన్ వివరాలు తెలుసుకున్నారు. రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. వీటిని 36 మున్సిపాల్టి లకు పంపిణీ చేస్తారు. ఈ ఆటో సామర్థ్యం 500 కిలోలు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తూ 'ఈ- ఆటోల' డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పం

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లోని 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లోని 120 లక్షల చెత్త బుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లను వినియోగిస్తోంది. అలాగే గుంటూరు, విశాఖపట్నంలలో వేస్ట్ టు

తరువాయి 2లో..



## కేరళ తీరాన్ని తాకిన
# నైరుతి రుతుపవనాలు



తాడేపల్లి, **(విజయభాను న్యూస్) :** గత వారం రోజులుగా దోబూచు లాడుతున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు భారత్‌లోకి ప్రవేశించాయి. కేరళ వద్ద రుతుపవనాలు తీరాన్ని తాకాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ ( ఐఎండీ ) అధికారి కంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేస్తుంటాయి. అయితే వాతావరణ పరిస్థితుల ప్రతికూలత కారణంగా వారం రోజులు ఆలస్యంగా దేశంలోకి వచ్చాయని వాతావరణ శాఖ వెల్లడించింది. లక్షద్వీప్, కేరళ ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమన ప్రభావంతో కేరళలో గత 24 గంటలుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అలప్పుజా, ఎర్నాకుళం ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రానున్న రెండు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కర్ణాటక, తమిళనాడు మీదుగా కదిలేందుకు వాతావరణం అనుకూలంగా ఉందని ఐఎండీ తెలిపింది. వారం రోజుల్లో

తరువాయి 2లో..

## ప్రధాని మోదీని కలిసిన ఓపెన్‌ఏఐ సీఈవో.. ఏఐపై చర్చ



దిల్లీ: చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రధాని మోదీని కలిశారు. కొద్దిరోజుల క్రితం భారత్‌కు వచ్చిన శామ్.. చాట్‌జీపీటీ గురించి టెక్ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన గురువారం ప్రధాని మోదీతో కొద్ది నిమిషాలపాటు భేటీ అయ్యారు. ఈ సమావేశం ఎంతో గొప్పగా జరిగిందని శామ్ చెప్పినట్లు ఓ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. అయితే, ఈ భేటీపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. " కృత్రిమ మేధ గురించి తెలుసుకునేందుకు ప్రధాని మోదీ ఎంతో ఆసక్తి కనబరిచారు. ప్రస్తుతం కృత్రిమ మేధ వల్ల భారత్‌లో వచ్చే ఉద్యోగావకాశాలు, దాని వల్ల ఎదురయ్యే సవాళ్ల గురించి చర్చించాం. కృత్రిమ మేధకు చట్టబద్ధత కల్పించడంపై కూడా మా మధ్య చర్చ

తరువాయి 2లో..

## స్థాయీ సంఘం సమావేశంలో
# అన్ని అంశాలు ఆమోదం

### నగర మేయర్ మరియు స్థాయీ సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 22 అంశాలు, 2 టేబుల్ అంశాలు పొందుపరిచారని, అందు టేబుల్ అంశాలతో పాటు అని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు. ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి జి-20 సదస్సు కు, చందనోత్సవానికి అదనంగా తాత్కాలికంగా పారిశుధ్య పనులకు సిబ్బంది ఏర్పాటు, 30 రోజులలో డోర్ టు డోర్ చెత్త వాహనం ఏర్పాటు, పారిశుధ్య కార్మికులను ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా, ప్రధాన మంత్రి సురక్ష భీమా

తరువాయి 2లో..

# జగన్ పాలనలో న్యాయవాదులూ బాధితులే



కడప: న్యాయవాదులకు అనేక హామీలు ఇచ్చిన సీఎం జగన్.. వాటిలో ఒక్కటీ నెరవేర్చలేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. జగన్ పాలనలో న్యాయవాదులు కూడా బాధితులేనని ఆరోపిం చారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా కడపలో న్యాయవాదులతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ వైకాపా పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "సీఎం జగన్ అన్ని వ్యవస్థలనూ నాశనం చేశారు. ప్రజావేదిక కూల్చివేతతో పరిపాలన ప్రారంభించారు.

న్యాయ వాదులపైనా దాడులు చేయించారు. తెదేపా అధికారం లోకి వచ్చాక వెంటనే న్యాయ వాదుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తాం. రాజకీయ లబ్ధి కోసమే ప్రాంతాల మధ్య జగన్ చిచ్చుపెట్టారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. కోర్టుల్లో ఎంత దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయో నేను స్వయంగా చూశాను. కనీసం కూర్చొనేందుకు కుర్చీలు కూడా లేవు. తెదేపా ప్రభుత్వంలో న్యాయశాఖకు అధిక నిధులు కేటాయించి నూతన భవనాలు, మౌలిక వసతులు కల్పిస్తాం. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే కొత్త భవనాలు ఏర్పాటు చేస్తాం. న్యాయవాదులకు హెల్త్‌కార్డులు అందజేస్తాం. ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు రూ.10లక్షల ఆర్థికసాయం అందిస్తాం. తెదేపా లీగల్

తరువాయి 2లో..

# తెలంగాణకు 12, ఆంధ్రప్రదేశ్‌కు 5 వైద్య కళాశాలలు మంజూరు

హైదరాబాద్, (విజయభాను న్యూస్) : దేశంలో కొత్తగా మరో 50 వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 5, తెలంగాణకు 12 కొత్త కాలేజీలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు కానున్నాయి. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో మొదలవుతాయని కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

తెలంగాణలో.. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్‌లలో కొత్త కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించింది. మేడ్చల్-మల్కాజిగిరిలో అరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సీఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో కొలంబో ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఏర్పాటు కానున్నాయి. మిగిలిన అన్ని కాలేజీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది.




# సమస్యలు పరిష్కారానికి అందరూ సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** గంగవరం పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా ప్రతినిధులు, గంగవరం పోర్టు కార్మికులు, కార్మిక సంఘాలు, పోర్టు యాజమాన్యంతో జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున మాట్లాడుతూ సమస్యలు పరిష్కారానికి, చర్చలు విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్మికులు, కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై పోర్టు యాజమాన్య ప్రతినిధుల నుండి వివరణ తీసుకున్నారు. కార్మికుల సమస్యలపై యాజమాన్య ప్రతినిధులు ఇచ్చిన వివరణ ప్రకారం కార్మికులు అందరూ శాశ్వత ఉద్యోగులేనని, గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్ట్ సర్వీసెస్ ఉద్యోగులకు ఒకే విధంగా పరిగణిస్తామని తెలిపారు. కార్మికులకు అందిస్తున్న ప్రత్యేక అలవెన్సు రెట్టింపు చేయాలని, కార్మికుల విద్యార్హతలను పరిగణనలోనికి తీసుకొని సాంకేతిక విద్యార్హతలు గల కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించి వారికి అదనంగా రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని పోర్టు యాజమాన్యానికి కలెక్టర్ తెలిపారు.

తొలగించిన కార్మికులను వారి నుండి వివరణ తీసుకొని తిరిగి నియామకం చేయాలన్నారు. బేసిక్ పే పెంపు అంశం ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని దాని గూర్చి ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించుటకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లోనే కాకుండా, ఇతర ఆసుపత్రుల్లో కూడా చికిత్స అందించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా పోర్టు యాజమాన్యానికి తెలిపారు. పోర్టు యాజమాన్యం సామాజిక బాధ్యతగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుటకు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం వచ్చే గ్రాట్యూటి వీలైనంత ఎక్కువ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. కార్మికుల యూనియన్ బిల్డింగు పోర్టు ఆవరణ బయట నిర్మించుకొనుటకు నిధులు అందజేస్తామన్నారు. కార్మికులకు

తరువాయి 2లో..

# 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కళ్యాణమండపాలకు, క్యాంటీన్ కు తేదీ.20-06-2023న ఉదయం 11.00గంటలకు 4వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 31వ వార్డులో టిఎస్అర్ వాణిజ్య సముదాయం (మొదటి అంతస్తు)లో 4(యన్.బి), 5, 6, 7, 10, 11, 14, 12(ఎస్.టి), 16(డబ్ల్యు.ఎం.), 17(జనరల్), 18(ఎస్.సి) కింద అంతస్తులో 31, 47(జనరల్), వార్డు నెంబర్- 35లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9 , 10 , 11, 12 (జనరల్), 15 (ఎస్.సి.), మొదటి అంతస్తులో 1( ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7వరకు, 9 నుండి 14, 15(జనరల్), పూర్ణ మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న బుబాస్ ఫర్నిచర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్-2 (గ్రౌండ్ ఫ్లోర్), వేలం వేయబడును. వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 1, 2, 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్ పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మీ టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 1, 3, 7, 6, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యాభాగ్ వాణిజ్య సముదాయం నందు 8 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం %--% 9, వార్డు నెంబర్-37 లోని రెల్లి వీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్ 1, 2, 4, జడ్జీ కోర్ట్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్-8(జనరల్), 36వ వార్డులో అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లి వీధి షిప్ మార్కెట్(రోడ్ సైడ్), జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ కు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# కాపీరైట్ చట్టంపై జాతీయ వెబినార్ నిర్వహణ




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా 'ఏఐ జెనరేటెడ్ వర్క్స్- ఆథర్‌షిప్ అండ్ ఓనర్‌షిప్ అండర్ ద కాపీరైట్ ఏక్ట్, 1957' అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్‌ను నిర్వహించింది.

డిపిఐఐటి-ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ సదస్సు 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 862 మంది విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, ఐపి నిపుణులు సదస్సులో పాల్గొన్నారన్నారు. కాపీరైట్ చట్టం, ఏఐ జనరేటెడ్ వర్క్స్ తదితర అంశాలు మానవ జీవితంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయి అనే అంశంపై ప్రసంగించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జ్ఞానాన్ని సృష్టించిన వారికి, ఆవిష్కరించిన వారికి కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.మేధో హక్కుల పరిరక్షణలో కాపీరైట్ చట్టం ఉపయోగాన్ని తెలియజేశారు. ముఖ్య అతిథి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ రచయితలు, కళాకారులు, డిజైనర్లు, కంపోజర్లు ఇతర సృజనాత్మక వ్యక్తుల కాలాన్ని, మేధస్సును పరిరక్షించే దిశగా ప్రత్యేక హక్కులు అవసరాన్ని తెలియజేశారు. ఏఐ, చాట్ జిపిటి, చాట్‌బోట్ వంటి నూతన సాంకేతికతలు ఆవిర్భావంతో ఎదురయ్యే కాపీరైట్ చట్టాల అవసరం, నూతన సవాళ్లను వివరించారు. అనంతరం నిర్వహించిన సాంకేతిక ప్రసంగాలలో భారత ప్రభుత్వ రిజిస్ట్రార్స్ ఆఫ్ కాపీరైట్ పూర్వ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి.ఆర్ రఘువేందర్ నూతనంగా ఏఐ సాంకేతిక ఆవిర్భావంతో ఎదురయ్యే సవాళ్లు, చట్టపరమైన అంశాలను విపులీకరించారు.

# సమగ్ర మంచినీటి సరఫరా పథకం పనులు పరిశీలన



నెల్లిమర్ల (విజయభాను న్యూస్): విజియనగరం, విశాఖపట్నం, పార్వతిపురం మన్యం మరియు శ్రీకాకుళము జిల్లాలలో గల పురపాలక సంఘములలో ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ వారి నిదులతో చేపడుతున్న సమగ్ర మంచినీటి సరఫరా పథకములు యొక్క పనులు పరిశీలించుటకు విజయవాడ నుండి ప్రదాన ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక శాఖ వారు నెల్లిమర్ల పురపాలక సంఘంలో మంచినీటి సరఫరా నిమిత్తం నిర్మిస్తున్న వూటబావులు మరియు గేలరీ పనులను సంబందిత అధికా రులతో పరిశీలించియున్నారు. అనంతరం వియనగరం, విశాఖపట్నం, పార్వతిపురం మన్యం మరియు శ్రీకాకుళము జిల్లాలలో గల ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ అధికారులతో త్రాగునీటి సరఫరా గూర్చి, అర్బన్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణము, 15 వ ఆర్థిక సంఘం నిధులు తో జరుగుతున్న వివిధ అబివృద్ధిపనులు మరియు వివిధ అబివృద్ధి పనులు యొక్క టెండర్లు త్వరితగతిన పిలిచి పనులు పూర్తి చేయవలసినదిగా సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసియున్నారు మరియు మంచినీటి సరఫరా పథకములు యొక్క పనులు త్వరితగతిన పూర్తి చెయవలసినదిగా నాలుగు జిల్లాల అధికారులకు సూచనలు చేసియున్నారు. పి.ఆనందరావు, ప్రదాన ఇంజనీర్ ప్రజారోగ్య సాంకేతిక శాఖ విజయవాడ వారితో కె.రాజారావు , పర్యవేక్షక ఇంజనీర్, ప్రజారోగ్య సాంకేతిక శాఖ, విశాఖపట్నం, మరియు నాలుగు జిల్లాల కార్యనిర్వాహక ఇంజనీరు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు,






సహాయక ఇంజనీర్లు, పాల్గొనడం జరిగింది.

# రీ సర్వే పనుల్లో దాదాపు శతశాతం లక్ష్యాలు పూర్తి

## జెసి ఎం.నవీన్




శ్రీకాకుళం, : జిల్లాలో జూన్ మాసాంతానికి పూర్తికావలసిన రీసర్వే పనుల్లో దాదాపు శతశాతం పూర్తయినట్లు జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి.సాయిప్రసాద్ కు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రీసర్వే పనుల పురోగతిపై భూ పరిపాలన ప్రధాన కమీషనర్ సంయుక్త కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశానికి జిల్లా కేంద్రం నుండి జెసి హాజరై మాట్లాడుతూ రెండవ విడత రీసర్వే పనుల్లో జూన్ మాసానికి గాను 150 గ్రామాలు లక్ష్యాలను ప్రభుత్వం నిర్ధేశించడం జరిగిందని తెలిపారు. అందులో ఇప్పటివరకు 133 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని దీంతో దాదాపు శతశాతానికి అతిచేరువలో ఉన్నట్లు చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో రీసర్వే పనుల పురోగతి విషయమై ప్రధాన కమీషనర్ అభినందిస్తూ, మిగిలిన జిల్లాల్లో కూడా ఇదే మాదిరిగా నిర్దేశించిన సమయానికి ముందే పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆకాంక్షించారు. జూన్ మాసంలో చేపట్టిన రీసర్వే పనుల పురోగతిపై ఆరా తీసిన సిసిఎల్ఎ ప్రతి రోజు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఎప్పటికపుడు తగిన సూచనలు, సలహాలు అందించడం ద్వారా నిర్దేశించిన సమయానికి ముందే లక్ష్యాలను సాధించగలిగినట్లు జెసి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఆంధ్రప్రదేశ్ ధ్యేయం



ఎనర్జీ ప్రాజెక్టులు ప్రారంభించింది. త్వరలో రోజుకు 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రూ.157 కోట్లతో 81 మున్సిపాలిటీలలో 135 గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు నిర్మిస్తున్నారు. 71 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు, తడి చెత్త నిర్వహణకు 29 వేస్ట్ టు కంపోస్ట్, నాలుగు బయో మిథనేషన్ ప్రాజెక్ట్‌లు నడుస్తున్నాయి. లక్ష లోపు జనాభా ఉన్న 66 మున్సిపాలిటీల్లో రూ.1,445 కోట్లతో 206 టీపీఐఎస్‌లు, లక్ష లోపు జనాభా ఉన్న 55 మున్సిపాలిటీల్లో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా చిన్న మున్సిపాలిటీల్లో ఈ-ఆటోలు ప్రవేశపెడుతున్నారు.

# కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు

ఇవి రాయలసీమలోకి ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు

తెలంగాణలో మరో మూడురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని బుధవారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం బలహీనపడిందని పేర్కొన్నది. రాగల మూడు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు ఠారెత్తించాయి.

# ప్రధాని మోదీని కలిసిన ఓపెన్‌ఏఐ సీఈవో.. ఏఐపై చర్చ

జరిగింది" అని శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. కొద్దిరోజుల క్రితం శామ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇతర దేశాల కంటే ముందుగా భారత్‌లోనే చాట్‌జీపీటీని ఎక్కువ మంది ఉపయోగించడం ప్రారంభించారని తెలిపారు. ఎక్కువ మంది భారతీయులు చాట్‌జీపీటీ పట్ల ఆసక్తి కనబరచడం తనకు సంతోషానిచ్చిందన్నారు. మరోవైపు, చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్ కారణంగా మానవ మనుగడకు సవాళ్లు ఎదురయ్యే ప్రమాదం ఉందని గత కొంతకాలంగా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే పలు దేశాలు చాట్‌జీపీటీ వినియోగంపై నిషేధం విధించగా, మరికొన్ని దేశాలు కఠిన నిబంధనలు రూపొందించాయి. త్వరలో భారత్ ప్రవేశపెట్టబోయే నూతన డిజిటల్ బిల్లులో కూడా ఏఐ టూల్స్‌కు చట్టబద్ధత కల్పిస్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలపై కేంద్ర ఐటీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఒక ప్రకటన చేశారు. ఏఐ టూల్స్‌కు చట్టబద్ధత కల్పించాలా వద్దా అనే దానిపై కేంద్రం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. దేశ ప్రజల డిజిటల్ అవసరాలకు తగినట్లుగా సరికొత్త సాంకేతికత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, అదే సమయంలో సైబర్ భద్రత అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.

# జగన్ పాలనలో న్యాయవాదులూ బాధితులే

సెల్‌ను బలోపేతం చేస్తున్నాం.. ఇప్పుడు కష్టపడిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయి. నామినేటెడ్ పదవుల్లోనూ న్యాయవాదులకు అవకాశం కల్పిస్తాం. చట్టాన్ని అతిక్రమించి న్యాయవాదులపై కేసులు పెట్టిన అధికారులపై జ్యుడీషియల్ విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

# స్థాయీ సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

యోజన పథకాలకు ప్రీమియం చెల్లింపునకు, విలీన పంచాయతీలోని సిబ్బంది కొనసాగింపు, 30 రోజులకు తాత్కాలికంగా పందుల నిర్మూలనకు కావలిసిన సిబ్బంది, వాహనము ఏర్పాటుకు, పొరుగు సేవలకు సేవా రుసుం చెల్లింపు సుమారు రూ.114.50లక్షలు ఆమోదం తెలిపారని, ఐ.టి. విభాగపు టెలీకాన్ఫరెన్స్ నిర్వహణకు రూ. 8.00లక్షలు, ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి 17, 18, 19 అంశాలు షరతులతో కూడిన అనుమతులు మొదలైనవి ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందినా లీజుల పొడిగింపు తో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, కనక మహాలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, ఆర్జీవీ కృష్ణ, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి అందరూ సహకరించాలి

రుణాలు మంజూరు విషయమై బ్యాంకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. పోర్ట్ యాజమాన్యం కార్మిక సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలపై తీసుకున్న చర్యలను వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. కార్మికులకు సమస్యలు ఉంటే నేరుగా కలెక్టరుకు తెలియజేయవచ్చునని, పోర్టు సాధారణ కార్యకలాపాలకు కార్మికులు అంతరాయం కలిగించకూడదని, యాజమాన్యంతో చర్చించి మెరుగైన ఫలితాలను పొందాలని తెలిపారు.

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్టు సర్వీసెస్ ఉద్యోగులను ఒకే విధంగా పరిగనించాలన్నారు. కార్మికుల తరపున నొల్లి తాతారావు, మాత అప్పారావు మాట్లాడుతూ కనీస వేతనం అమలు, బేసిక్ పే పెంపు, జిపిఎస్, గ్రాట్యూటీ, డస్ట్ అలవెన్స్, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, కార్మికులకు వైద్య సదుపాయం తదితర 11 అంశాల సమస్యలను తెలుపగా, కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు నిలుపుదల చేయాలని, పునరావాస ప్యాకేజీ లో నియమితులైన ఉద్యోగులు శాశ్వతమా, తాత్కాలికమా వివరణ కావాలని, గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్టు సర్వీసెస్ సంస్థల ఉద్యోగులను ఒకే విధంగా పరిగణించాలని కోరగా ఆయా అంశాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.జె. రావు , సీనియర్ అడ్వైసర్ సాంబశివరావు , సిఈఓ బి.జి గాంధీ, మాజి శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు ,ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ ,జనరల్ మేనేజర్ డిఐసి సిహెచ్ గణపతి , లేబర్ డిప్యూటీ కమిషనర్ సునీత, డిసిపి ఆనంద్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

# ఉచిత బిపి, షుగర్ వైద్య సేవలు...



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి నెల రెండవ గురువారం శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు ఉచిత బీపీ షుగర్ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ రోజు వైద్య శిబిరంలో డాక్టర్ సూర్య తేజ్ గారు పాల్గొని, అందరికీ వైద్య పరీక్షలు చేసి, తగిన సలహాలు, సూచనలు ఇస్తూ మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో స్నేహ సంధ్య వైద్య బృందం కేశవరావు, ప్రసాద్ నాయుడు, కిరణ్, రమణ, సుమతి, లావణ్యలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించు కోవాలని, అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగు తుందని, కావున ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# భీమిలి నియోజకవర్గ ఇంఛార్జి డా.సందీప్ పంచకర్ల సమక్షంలో

# జనసేన పార్టీ లో యువత చేరిక



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : తగరపువలస బాలాజీ నగర్, భీమిలి తోటవీధి ప్రాంతానికి చెందిన యువతను భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల సమక్షంలో,నీలాపు శంకర్ రెడ్డి చొరవతో 100 కి పైగా యువత డా.సందీప్ పంచకర్ల అధ్వర్యంలో జనసేన పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భీమిలి నియోజకవర్గం లో జనసేన పార్టీ గెలుపుకు అందరూ కలసి కష్టపడి పని చేయాలని, జనసేన పార్టీ అధికారంలోకి రాబోతుంది అని అన్నారు నిజాయితీగా కష్టపడి పని చేయడమే జనసేన పార్టీ ప్రధానమని ప్రజలందరూ తెలుసుకొని ఈ పార్టీని గెలిపించు కొనుటకు అందరిని కృషి చేస్తు న్నామని యువకులు అందరూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమములో...

నాయకులు శ్రీను బాబు పరిమి భువనేశ్వరి, నానాజీ, అనిల్, శివ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# సముద్రాల జలాలను కాపాడుకోవాలి

## భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము




భీమునిపట్నం : విజయభాను న్యూస్ సముద్రాల దినోత్సవం సందర్భంగా సాగర తీరంలో గోస్తానీ నది సాగర తీరం కలిసిన చోట సాగర సంగమం దగ్గర అసోసియేషన్ ఆఫ్ పీపుల్ పవర్ ఆధ్వర్యంలో పార్లే ఫర్ ఇండియా వారి సౌజన్యంతో ఊహ్యా ఫౌండేషన్ సహకారంతో జీవీఎంసీ సిబ్బంది సాగర్ తీరం శుభ్రపరచారు దీనికి ముఖ్య అతిథి గా భీమిలి జోన్ కమిషనర్ బొడ్డేపల్లి రాము హాజరై మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఇంకా చేపట్టాలని సముద్రాల జలాలు కాపాడుకోవాలని అలాగే జీవరాశులు మనుగడ ప్లాస్టిక్ వల్ల చాలా ఇబ్బందికి గురి అవుతున్నాయని వాటిని తగ్గించడం ప్రజల యొక్క బాధ్యత అని తెలియజేసారు అలాగే ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు చేయాలని సూచించారు పీపుల్ పవర్ భాస్కర్ మాట్లాడుతూ చిన్నప్పుడు నుంచే పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించాలని యువత ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత ఉందని తెలిపారు పార్లే ఫర్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ ఎక్కువ శాతం ఆక్సిజన్ సముద్రాలు దగ్గర వస్తుందని పిల్లలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

విద్యార్థులు భీమిలి మూడవ వార్డు శానిటేషన్ సిబ్బంది రాజేష్ శర్మ మరియు పీపుల్ పవర్ సభ్యులు లక్ష్మణ స్వామి శివ గోపీనాథ్ సురేష్ ఝాన్సీ రాజు అనిల్ ఊహ్యా ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం. విద్యుత్ ఛార్జీలు పెంచి

# ప్రజలను బేంబేలెత్తిస్తున్నారు

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : విద్యుత్ వినియోగదారులపై రకరకాల చార్జీలతో రాష్ట్ర ప్రభుత్వం టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు విమర్శించారు. స్థానిక టి డి పి కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులపై ఎన్నో రకాల బాదుడులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను బేంబేలెత్తిస్తుందని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన ప్రభుత్వం లేనిపోని బాదుడులతో కంటిమీద కునుకు లేకుండా చేస్తుందని అన్నారు. డిమాండ్ చార్జీలు, కస్ట మర్ చార్జీలు, ఈడీ చార్జీలు, ట్రూ ఆప్ చార్జీలతో మోత పెట్టిస్తుందని అన్నారు. ఇది చాలదు అన్నట్లు కొత్తగా ప్యూయల్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్ మెంట్ చార్జీ అంటూ తెరమీదకు తెచ్చిందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పడమంటే అర్థం ఇదా అని అన్నారు. వేసవి కాలం కావడంతో వినియోగదారుల యొక్క బలహీనతను గుర్తించిన జగన్ సర్కార్ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో గమనించాలని అన్నారు. వెయ్యి రూపాయలు విద్యుత్ బిల్లు వస్తే అందులో రెండువందల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విధించిన వివిధ రకాల చార్జీలే ఉంటున్నాయని అన్నారు. రాష్ట్రంలో అన్ని రకాలుగా చార్జీల మోతలు మోగించి, ప్రజల నడ్డి విరుస్తున్నా ముఖ్యమంత్రిలో చలనం లేదని అన్నారు. ఇదేనా ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజలు నానా అవస్థలు పడు తున్నారని గంటా నూకరాజు విమర్శించారు.

# ఉరిపోసుకుని వివాహిత ఆత్మహత్య

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : కడుపునొప్పి తాళలేక వివాహిత ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తగరపువలస దగ్గర జీరుపేట లో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం భోగాపురం మండలం,గుడివాడ లో నివాసం ఉంటున్న డెక్కతి కనక గోవింద రెడ్డి భార్య ధనలక్ష్మి(28) భీమిలి మండలం,జీరుపేట తన అమ్మ వాళ్ళ ఇంటికి గత 20 రోజుల క్రిందట వచ్చింది. అయితే ఇక్కడకు వచ్చినప్పటి నుంచి ఆమె కడుపునొప్పితో బాధపడుతుంది. కాగా బుధవారం మధ్యాహ్నం 1 గంటకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకుంది. అయితే కొంతసేపటికి ధనలక్ష్మి అమ్మ వచ్చి చూడగా ధనలక్ష్మి ఫ్యాన్ కు ఉరివేసుకొని కనబడింది అయితే ఆమెను సంగివలస ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. అయితే డాక్టర్లు చూసి ధనలక్ష్మి మృతి చెందినట్లు చెప్పారనీ అన్నారు. మృతురాలి బ్రదర్ జీరు గురునాధ్ రెడ్డి ఫిర్యాదుమేరకు ఎస్.ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

# ఫలించిన పితాని కృషి

### - కన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



కాకినాడ రూరల్, విజయభాను న్యూస్ : సుమారు యాడాదిబట్టి శంకుస్థాపన చేసి అపరిష్కృతంగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేసిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబుకు స్థానిక మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాముతో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. తూరంగి గ్రామం రవీంద్ర నగర్ పాత పోస్ట్ ఆఫీస్ వీధి, రవీంద్ర నగర్ హరిజన పేట, మీసాల చిన్నయ్యపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఏడాది కావస్తున్న అధికారులు చొరవ తీసుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉండిపోయాయి. దీంతో విషయం తెలుసుకున్న తూరంగి మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము స్పందించి సమస్యను కురసాల కన్నబాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వెంటనే కన్నబాబు స్పందించి అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పితాని వెంకటరాము మాట్లాడుతూ సకాలంలో స్పందించిన కురసాల కన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటపాటలతో అలరించిన చిన్నారులు



ములగాడ (విజయభాను న్యూస్) : మల్కాపురం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న చిన్నారుల వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం చిన్నారులు ఆటపాటలతో అందరినీ అలరించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, మూకాభినయం తదితర ఆటలతో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. ఈ పోటీలను కార్మిక నాయకులు బి.సత్యానందం, జాతీయ సేవా పథకం వాలంటీర్ లావణ్య, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు నిర్వహించారు. విజేతలకు శిబిరం ముగింపు ఉత్సవంలో బహుమతులను అందజేస్తారు.

అనంతరం బృంద గానాలను, నాట్యాలను బాలలు ప్రాక్టీస్ చేశారు.

వీరందరినీ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.

# పాత్రికేయుల సేవలు అభినందనీయం



కాకినాడ (విజయభాను న్యూస్) : కాకినాడ పాత్రికేయులు చేస్తున్న సేవలు అభినంద నీయమని ఏపీ ఉద్యోగ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుద్దటి రామ్మోహన్ రావు, సెక్రెటరీ పేపకాయల వెంకటకృష్ణ, ఉపాధ్యక్షుడు పాలపర్తి మూర్తి బాబుతో పాటు ఇతర ఎన్జీవో సంఘ నాయకులతో కలిసి రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ సహకారంతో కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్లో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని సందర్శించి మజ్జిగ పంపిణీ చేశారు. 45 రోజులుగా విశ్రాంతి లేకుండా పాత్రికేయులు ప్రజల దాహార్తిని తీర్చడం వెలకట్టలేనివని సంఘ నాయకులు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా మండుతున్న ఎండలకు ప్రజలు అల్లాడుతున్నారని వారికి మజ్జిగ ఇచ్చి దాహం తీర్చడం ఆనందాయకమని వారన్నారు.

వీరితోపాటు ఎన్జీవో నాయకులు వై పద్మ మీనాక్షి, మట్టపర్తి వెంకటేశ్వరరావు, సరెళ్ళ చంద్రరావు, కెవిఎస్వి ప్రసాద్, షేక్ అజీజ్, సత్తిరాజు, చటర్జీలు మజ్జిగ చలివేంద్రం సందర్శించారు.

మరో అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరై జర్నలిస్టులు సేవలను కొనియాడారు.

# డిప్యూటీ మేయర్ గా ముచ్చు లయా యాదవ్ ఎన్నిక

- ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్
- నగరాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్న డిప్యూటీ మేయర్ లయా యాదవ్



విజయనగరం, (విజయభాను న్యూస్) : నగర డిప్యూటీ మేయర్ 1 గా ముచ్చులయా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నిర్వహణలో ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్ 1 గా వ్యవహరించిన ఇసరపు రేవతి దేవి రాజీనామాతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈరోజు నిర్వహించిన ఎన్నికలో 1వ డివిజన్ కార్పొరేటర్ ముచ్చు లయాయాదవ్ పేరును 13వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి ప్రతిపాదించారు. 40 వ డివిజన్ కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి బలపరిచారు. సభ్యులందరూ ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముచ్చు లయా యాదవ్ డిప్యూటీ మేయర్ 1గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని అందించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ అనివార్యమైన డిప్యూటీ మేయర్ 1 ఎన్నికకు సంబంధించి వైసీపీ నుండి ఒకే అభ్యర్థిని ప్రతిపాదించడం జరిగిందని, ఇతరులు ఎవరు పోటీలో లేకపోవడంతో ఆమె ఎన్నిక లాంఛనప్రాయం అయిందని ఆయన తెలిపారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరపాలక సంస్థగా ఏర్పడిన తర్వాత జరిగిన మొదటిసారి ఎన్నికలో డిప్యూటీ మేయర్ 1గా ముచ్చు నాగలక్ష్మి గతంలో ఎన్నికయ్యారని, ఆమె మరణంతో అదే సామాజిక వర్గానికి చెందిన 13 వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి డిప్యూటీ మేయర్ 1గా ఎన్నికయ్యారని అన్నారు. అయితే ఆమె వ్యక్తిగత కారణాలవల్ల ఈమధ్య పదవికి రాజీనామా చేశారని చెప్పారు. దీంతో విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి నగర పాలక సంస్థ అధికారులు తీసుకువెళ్ళడంతో ఈ రోజున డిప్యూటీ మేయర్ 1ఎన్నిక నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలో ముచ్చు లయా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరి సమిష్టి కృషితో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు. డిప్యూటీ మేయర్ 1 గా ఎన్నికైన ముచ్చు లయా యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆశీస్సులతో డిప్యూటీ మేయర్ 1గా గెలుపొందానని అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఉన్నత విద్యా అవకాశానికి, డిప్యూటీ మేయరు పదవికి సహకరించిన ఆయనకు అభినందనలు తెలిపారు. అందరితో సమాలోచనలు జరిపి నగర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# భారతీయతలో- అమృత కాలం అనే అంశంపై జాతీయ స్థాయి సదస్సు శివానంద సుపథ ఫౌండేషన్

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : శివానంద సుపథ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సద్గురు శివానందమూర్తి దివ్య ఆశీస్సులతో భారతీయతలో - అమృత కాలం అనే అంశంపై రెండు రోజులు పాటు జాతీయస్థాయిలో సదస్సును ఆంధ్ర విశ్వకళా పరిషత్ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లోగల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఈనెల 10వ తేదీ మరియు 11వ తేదీ రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కనీవినీ ఎరుగని రీతిలో సదస్సును నిర్వహిస్తారనీ ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ప్రముఖులు ఆచార్యులు పాల్గొని జ్యోతిష్యం , ఆరాధ్య వ్యవస్థ , ఆలయ వ్యవస్థ, రక్షణ వ్యవస్థ , శిక్షణ వ్యవస్థ , ఆధ్యాత్మికత - భారతీయత , ఆర్త వ్యవస్థ ఇలా అనేక రకాల అంశాలపై మేధావులు ప్రసంగిస్తారు. విశాఖలో మొట్ట మొదటి సారిగా మానవాళి మనుగడకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న జాతీయస్థాయి సదస్సుకు విచ్చేసి జయప్రదం చేయమని రాధాకుమారి తెలిపారు.

విజయభాను

## సంపాదకీయం

### అందరికీ ఇంటర్నెట్

రికార్డులకెక్కింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ పాలనలో...విద్య, ఆరోగ్యం, మానవాభివృద్ధి, లింగ సమానత్వం, సామాజిక అభివృద్ధి, పర్యావరణం... ఇలా అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిచిన ఆ రాష్ట్రం డిజిటల్ రంగాన్ని సామాన్యుడికి అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేయడం శ్లాఘనీయం. పేద, గొప్ప తారతమ్యాలు లేకుండా అందరికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో కె-ఫోన్ (కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్) ప్రాజెక్టును ఆ రాష్ట్ర సి.ఎం పినరయి విజయన్ తాజాగా ప్రారంభించారు. రోజురోజుకూ ఇంటర్నెట్ ధరలను పెంచేస్తూ, సామాన్యుడిని పీల్చిపిప్పి చేసి లాభాలను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేట్ కేబుల్ నెట్‌వర్క్‌లు, సర్వీస్ ప్రొవైడర్లకు ప్రత్యామ్నాయంగా కేరళ ప్రభుత్వం కె-ఫోన్ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 లక్షలకుపైగా కుటుంబాలకు ఉచితంగా, మిగిలిన వారికి సబ్సిడీ రేట్లకు హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంతోపాటు అవసరమైన డిజిటల్ సాధనాలతో, అవకాశాలతో వారికి సాధికారత కల్పించడమే ఈ బృహత్తర ప్రాజెక్టు లక్ష్యం.

కంప్యూటర్ లిటరసీ, డిజిటల్ డివైడ్ వంటి మాటలు ఎక్కువగా వింటున్నాం. ఎటువంటి అసమానతలు లేకుండా అందరికీ అందుబాటులో ముఖ్యంగా సామాన్యులకు అంతర్జాలాన్ని అందుబాటులోకి తేవడం బహుప్రశంసనీయం. ఐ.టి రంగంలో ప్రపంచం శరవేగంగా దూసుకెళ్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో 20 లక్షల బిపిఎల్ కుటుంబాలను ఆ పోటీలోకి తీసుకొచ్చేందుకు లెఫ్ట్ డెమొక్రటిక్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం ముదావహం. ఇప్పటికే 17,412 ప్రభుత్వ కార్యాలయాలకు, 2,105 నివాసాలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. రెండు వేల బహిరంగ ప్రదేశాల్లో ఉచిత వైఫై సదుపాయం కూడా అందిస్తుంది. 30 వేల కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా ఇది సాధ్యమైంది.

సమగ్ర సామాజిక ప్రగతికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం 2017లో ప్రారంభించిన ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చుతోంది. భారీ వరదలు, కోవిడ్ విజృంభణ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి ఆటంకం కలిగించినప్పటికీ, ప్రాజెక్టను అమలులోకి తీసుకురావడం 'నూతన కేరళ ఆవిర్భావం' దిశగా ప్రభుత్వ సంకల్పాన్ని చూపుతుంది. యూనివర్సల్ ఇంటర్నెట్ కనెక్టివిటీ నాలెడ్జ్ ఎకానమీ వృద్ధికి తోడ్పడుతుంది. కె-ఫోన్ ప్రాజెక్టు మారుమూల గ్రామాల్లో సైతం స్టార్టప్‌లు, ఇతర చిన్న పరిశ్రమలను ప్రేరేపించే పథకం, తద్వారా ఉపాధి అవకాశాలు వెల్లువెత్తించాలనేది ప్రభుత్వ సంకల్పం. ఆన్‌లైన్‌లో ఇప్పటికే ఉన్న ఎనిమిది వందల ప్రభుత్వ సర్వీసులను కె-ఫోన్‌తో అనుసంధానమై ఒకే సైట్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు.

కె-ఫోన్ ఇప్పటికే ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించింది, అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేలా, కార్పొరేట్ ఆధిపత్య టెలికాం రంగానికి ఓ ప్రత్యామ్నాయం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోలేక ఏ ఒక్కరూ వెనకడుగు వేయకూడదన్నదే ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నిర్ణయం. ప్రజల కనీస అవసరాలైన ఆహారం, దుస్తులు, నివాసం, జీవిత ప్రగతికి ప్రాథమిక అవసరంగా మారిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి వాటిపై శ్రద్ధ వహించే ప్రభుత్వం వాస్తవంగా మారింది.

ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వరంగంలో హైస్పీడ్ బ్రాడ్ బాండ్ నెట్‌వర్క్‌లు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో సేవలందించడంలో వెనుకబాటు ఉంది. కేరళ ప్రభుత్వం మాదిరిగా బిపిఎల్ కుటుంబాలన్నింటికీ ఉచితంగా కనెక్షన్లు అందించే ప్రణాళికేదీ ఈ ప్రభుత్వాల వద్ద లేదు. అన్నింటా ఐ.టి రంగం విస్తరిస్తున్న ఈ తరుణంలో కార్పొరేట్, ప్రైవేట్ దోపిడీ నుంచి సామాన్యుడికి ఊరట కలిగించే ప్రణాళికలను చేపట్టడం బాధ్యతగా మిగిలిన ప్రభుత్వాలు కూడా తీసుకుని, కేరళ బాటలో నడవాలి.

## జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం: మంత్రి బొత్స

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఈనెల 12న పల్నాడు జిల్లా క్రోసూరులో సీఎం జగన్.. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్‌లను అందజేస్తారని తెలిపారు. సుమారు రూ.2500తో జగనన్న విద్యా కానుక కిట్‌లు ఇస్తున్నట్టు చెప్పారు. టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సీఎం చేతుల మీదుగా సత్కరిస్తామన్నారు.

విద్యా కానుక కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1100 కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి బొత్స తెలిపారు. అలాగే ఈనెల 28న నాలుగో విడత అమ్మఒడి నిధులను సీఎం విడుదల చేస్తారని వెల్లడించారు. మొదటి దశలో 12వేల పాఠశాలల్లో సాంకేతికత ద్వారా విద్య అందిస్తామన్నారు. రాష్ట్రంలో గోరు ముద్ద ద్వారా మంచి భోజనం అందిస్తున్నామని బొత్స వివరించారు.

# వి జె ఎఫ్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

## - ప్రధాన కార్యాలయం లో 798 సభ్యుల జాబితా ప్రకటన
## - 8 నుంచి 15 వరకు సభ్యత్వ పరిశీలన, కొత్త సభ్యులకు అవకాశం




డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్): ప్రతిష్టాత్మకమైన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనుంది.

ఫోరమ్ ఎన్నికలు నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ మల్లికార్జున నియమించిన ఫైవ్ మాన్ కమిటీ సమావేశం ఇటీవలే ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ అద్వర్యములో తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఉన్నతాధికారులు అంతా కూడా సభ్యత్వ నమోదు పరిశీలన ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రస్తుత కార్యవర్గ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్ట్ ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫోరమ్ బైలా ప్రకారం ప్రస్తుతం ఉన్న 798 సభ్యులతో పాటు నూతన సభ్యత్వాలు ఇచ్చే అంశాన్ని కూడా అధికారులు చర్చించారు. ఈనెల 8 నుంచి 15 వరకు సభ్యత్వాల పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఆర్డిఓ స్పష్టం చేశారు. మూడు ప్రాంతాల్లో సభ్యులకు సంబంధించిన జాబితాలు ప్రకటించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యాలయం, జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం ,ఆర్డీవో కార్యాలయాల్లో సభ్యత్వ జాబితాలు ప్రకటించాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ కార్యవర్గం ను ఆదేశించారు. ఈ ప్రక్రియ ప్రస్తుత కార్య వర్గం చేపట్టాలన్నారు.. ఓటర్ జాబితా సిద్దము కాగానే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆర్డీవో స్పష్టం చేశారు.తాజా సమావేశములో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డి ఐ జి బాల కృష్ణ, జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్, ఆర్ డీడీ మని రామ్ తో పాటు వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజ్ పట్నాయక్..కోశాధికారి పి ఎన్ మూర్తి..పలువురు జర్నలిస్ట్ లు ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు. వి జే ఎఫ్, అర్ డి ఓ, ఐ అండ్ పి ఆర్ కార్యాలయాల్లో 798 సభ్యులు జాబితా ప్రకటన.. గురువారము వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ ప్రధాన కార్యాలయం నోటీస్ బోర్డ్ లో 798 సభ్యుల జాబితాను అధికారుల కమిటీ సమక్షము లో ప్రకటించారు. అలాగే ఆర్డిఓ కార్యాలయము. ఐ అండ్ పి ఆర్ కార్యాలయం లో ఇదే జాబితాను సభ్యులకు అందు బాటులో ఉంచారు..ఈ కార్య క్రమంలో డీడీ మని రామ్ డి ఆర్ కార్యాలయం అధికారి గోపినాథ్ పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

**సభ్యులకు మెరుగైన సేవలు అందించాం....**
**ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు.**

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం సభ్యులందరికీ తమ కార్యవర్గం హయాంలో పారదర్శకమైన సేవలు అందించామని ఫోరమ్ ప్రస్తుత అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణములో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఫోరం ఎన్నికల నిర్వహణ, సభ్యత్వ పరిశీలనతో పాటు పలు అంశాలను అధికారులకు తెలియ చేసా మన్నారు.. వందల మంది సభ్యులు ఉండగా కేవలము ఐదుగురు మాత్రం అర్దము పర్థం లేని విమర్శలు.. పిర్యాదులు చేశారని ఐతే వారికి ఇది అలవాటుగా మారిందని కొట్టి పారేశారు.. ప్రతీ ఎన్నికలకు ముందు వారికి ఇదే పనిగా పెట్టు కుంటారన్నారు.. ఆరోపణలు చేసే వారు తొలుత వారి సంఘాలు, వసూలు చేసిన మొత్తాలు విజెఎఫ్ సభ్యులకి చెప్పి విలీనం చెయ్యాలని కోరారు.. ఆయా కార్య క్రమాలు లో ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ అర్. నాగరాజ్ పట్నాయక్, కోశాధికారి పి. ఎన్ మూర్తి, కార్య వర్గ సభ్యులు ఇరోతి ఈశ్వర్ రావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, గిరి బాబు, డేవిడ్, సనపల మాధవరావు, శేఖర్ మంత్రి, సీనియర్ పాత్రికేయులు హేమ సుందర్, కిల్లి ప్రకాష్ రావు, గంటా చంద్ర శేఖర్ తో పాటు భారీ గా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం గ్రేటర్ నిధులు

**- ఆర్థిక రాజధానిగా అవతరించబోతున్న విశాఖ మహా నగరాన్ని మరింత సుందరీకరిస్తాం - సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తున్నాం**

**- 14 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మేయర్ హరి వెంకటకుమారి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె.రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు**





సీతమ్మధార (విజయభాను న్యూస్): గ్రేటర్ పరిధిలో ఉన్న అన్ని వార్డులలో అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా గ్రేటర్ నిధులు మంజూరు చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రేటర్ విశాఖ 14 వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.

ఈమేరకు జీవీఎంసీ 14 వ వార్డు పరిధిలోని బాలయ్య శాస్త్రి లేఔట్ వద్ద వార్డు కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో రెండు కోట్ల యాభై మూడు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబందించి నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి తో కలిసి నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ ఆర్థిక రాజధానిగా అవతరించబోతున్న విశాఖ మహానగరాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడమే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెకె రాజు మాట్లడుతూ అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఆర్థిక బరోసా కల్పించే విదంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయా సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరేవిధంగా వాలంటియర్ వ్యవస్థ స్థాపించడంతో పాటుగా ప్రతి నాయకుడు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రూపకల్పన చేసారని గుర్తు చేసారు. కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేసిన శిలాఫలకన్ని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కె కె రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు కలసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, సాయిబాబా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కె.వి.బి.ఎస్.ఎన్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,లంక భాస్కర్, బల్ల శ్రీనివాస్ కోడూరు సత్యనారాయణ,నవీన్ భోగలింగేశ్వరరావు,శేషు,ప్రవీణ్ వర్మ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత విద్యార్థులకు మద్దతుగా నిలిచిన కెనడా ప్రధాని

ఒట్టావా : నకిలీ పత్రాలు సమర్పించిన దాదాపు 700మంది భారతీయ విద్యార్థులు బహిష్కరణకు గురికానున్నట్లు కెనడా ఇమ్మిగ్రేషన్ శాఖ కొద్దిరోజుల క్రితం వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో భారత విద్యార్థులు కెనడాలో శాశ్వత నివాసం కల్పించాలంటూ రోడ్లపై ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. బుధవారం జరిగిన పార్లమెంట్ చర్చలలో ఆయన భారత విద్యార్థుల గురించి మాట్లాడుతూ.. 'నకిలీ కాలేజీ అడ్మిషన్ పత్రాలకు సంబంధించి భారతీయ విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి మాకు తెలుసు. ఈ కేసులో బాధితులైన విద్యార్థులకు జరిమానా విధించకుండా... దీనికి కారణమైన దోషులను గుర్తించే పనిలో ఉన్నాం' అని ఆయన అన్నారు. అలాగే భారత విద్యార్థులకు మద్దతుగా, బహిష్కరణ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కెనడా ఎన్‌డిపి పార్టీకి చెందిన సింగ్.. పార్లమెంటులో ఏకగ్రీవ సమ్మతి తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ తీర్మానం నకిలీ పత్రాల వల్ల దేశ బహిష్కరణకు గురయ్యే విద్యార్థులను రక్షిస్తుంది.

కాగా, కెనడియన్ బోర్డర్ సర్వీస్ ఏజెన్సీ (సిబిఎస్ఎ) ఏడువందల మందికి పైగా భారతీయ విద్యార్థులు తమ విద్యా సంస్థ అడ్మిషన్ ఆఫర్ లెటర్లు నకిలీవి ఇటీవల గుర్తించింది. అయితే ఇందులో తమ తప్పేమీ లేదని.. ఇమ్మిగ్రేషన్ ఏజెన్సీనే తమని మోసం చేసిందని భారతీయ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలలోకి టీడీపీ మినీ మేనిఫెస్టోను విస్మృతస్థాయిలో తీసుకెళ్లాలి



గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన గాజువాక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన. గాజువాక పరిశీలికులు కిమాడి రామల్లిక మాట్లాడుతూ ప్రజల్లో మేనిఫెస్టో తీసుకెళ్లాలని కార్య కర్తలకు సూచించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతస్థాయిలో తీసుకువెళ్లాలన్నారు. వార్డుల్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వము యొక్క వైఫల్యాల్ని వివరిస్తూ,అలానే చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో యొక్క ఉపయోగాలను ప్రజలకు తెలపాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు పుచ్చ విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు చేరుకురి నాగేశ్వరరావు, రాష్ట్ర టి ఎన్ టి సి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, బీసీ సెల్ పార్లమెంట్ ప్రెసిడెంట్ తమ్మిన విజయకుమార్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు గారు, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిరే శివప్రసాద్, గాజువాక తెలుగు యువత ప్రెసిడెంట్ బాలునాయుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహారాజా బ్యాంక్ ప్రారంభం



కాకినాడ, విజయభాను న్యూస్ : ది మహారాజా కో-ఆప రేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కాకినాడలోని భానుగుడి జంక్షన్లో గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ బ్యాంకును కాకినాడ ఎంపీ వంగా గీత రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. అనంతరం నిర్వహిం చిన కార్యక్రమంలో ఆమె బ్యాంక్ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు. కాకినాడ నగరంలో మహారాజా బ్యాంక్ ప్రారంభించడం పట్ల ఎంపీ గీత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెఎన్టియు వైస్ ఛాన్సర్ జివిఆర్ ప్రసాదరాజు, కాకినాడ టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర, కిమ్స్ చైర్మన్ కే సత్యనారాయణ రాజు, శ్రీ బ్యాంక్ చైర్మన్ సిహెచ్ ఎస్ ఎస్ ఆర్ కే చౌదరి, టౌన్ హాల్ అధ్యక్షుడు కే బామిరెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ, మహారాజా బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం రామకృష్ణంరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పైడా వెంకటనారాయణ, పైడా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, బ్యాంకు పాలకవర్గ సభ్యులు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో పెట్రోలియం బంక్ ప్రారంభం



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండల కేంద్రంలో ఐటిడిఏ పాడేరు వారి, ఆధ్వర్యంలో నిర్మించిన హిందుస్థాన్ పెట్రోలియం బంకు ప్రారంభోత్సవం గురు వారం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ లిసుమిత్ కుమార్లి ఐటిడిఏ పిఓ లిఅభిషేక్లి అరకులోయ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లిగొడ్డేటి మాధవిలి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ లిజల్లిపల్లి సుభద్రలి అరకులోయ శాసనసభ్యులు శ్రీ లిలిశెట్టి పాల్గుణలి అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణిజెడ్పిటిసి లిదీసరి గంగరాజులి సర్పంచ్ లిసోమెల రూతులి బంక్ ప్రారంభించారు. బంకు నిర్వహణను ఐటిడిఏ నేరుగా చేపడుతుందని స్పందనలో వచ్చిన దరఖాస్తులను ఆధారంగా సిబ్బందిని పూర్తి పారదర్శకతో నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బంకు ప్రారంభం సందర్భంగా అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి నేరుగా వాహనానికి ఆయిల్ వేశారు. బంకు ద్వారా ఐటిడిఏకు ఆదాయం వచ్చేలా సిబ్బంది పారదర్శంగా పనిచేయాలని సూచించారు. విశిష్ట అతిధుల మధ్య అటహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు లిశెట్టి ఆనంద్ మాజీ ఎంపీపీ శెట్టి గంగాధర్ స్వామి కోఆప్షన్ సభ్యుడు లిషేక్ మదీనాలి ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వేణుగోపాలరావు, డిఈఈ లిసుబ్బారావులి ఎంపీడీవో ఏవివి కుమార్తహసిల్దార్ రాంబాయి డిప్యూటీ తాసిల్దార్ లత్సా పాత్రుడు ఎస్సై రాము వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గంటా పై విమర్శలు చేయడం తగదు : నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం, విజయభాను న్యూస్ : ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును టి డి పి నుండి సస్పెండ్ చేయమనడం వారి అవివేకానికి నిదర్శనమని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పండగ కార్యక్రమంలో పాల్గొన్న గంటా శ్రీనివాసరావు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్య నారాయణ తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఫోటో దిగడంపై తప్పు పట్టి ఆ కారణం చే గంటా శ్రీనివాసరావును పార్టీ నుంచి సస్పెండ్ చేయమని అధిష్టానానికి కోరడాన్ని ఆయన తప్పు పట్టారు. ఉత్తరాంధ్రలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న గంటా శ్రీనివాసరావును ఈ విధంగా అనడం ఆయనను కించపరచి నట్లేనని ఈ మాటను వెనక్కి తీసుకొని ఆయనకు క్షమాణలు చెప్పాలని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. గంటా శ్రీనివాసరావు వంటి ఒక లెజెండ్ నాయకుడిని కేవలం పార్టీ ఇచ్చిన పదవులతో కాలం గడుపుతున్న నాయకుడు తప్పు పట్ట డం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గంటా శ్రీనివాసరావు పాల్గొన్నది పార్టీ కార్యక్రమం కాదని కేవలం ఒక గ్రామ దేవత పండగకు గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు పాల్గొన్నా రన్నారు. గ్రామపెద్దలు కోరికమేరకు అందరితో కలసి గ్రూప్ ఫోటో లో పాల్గొనడం తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. ఇకనైన ఇలాంటి చవుకబారు ఆరోపణలు మానుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ హితవు పలికారు.

# మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విజయనగరం, విజయభాను న్యూస్ : మహానాడులో పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసు కెళ్లాలని టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. అశోక్బంగ్లాలో టిడిపి జిల్లా విస్తత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా ఇటీవల ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి మౌనం పాటించారు. అనంతరం అశోక్గజపతిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన హామీలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకువెళ్లాలి, వీటి వలన ప్రజలకు వచ్చే ప్రయోజనాలు ఏంటి, ప్రస్తుత ప్రభుత్వ అసమర్ధత, అప్పుల పాలనను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రధానంగా మహిళల కోసం రూపొందించిన సంక్షేమాన్ని తెలపాలన్నారు. వైఎస్ జగన్ పాలనలో వైఫల్యాలను ప్రజలకు వివరించి, టిడిపి అధికారంలోకి వస్తే ఎటువంటి మేలు చేస్తుందో ప్రజలకు తెలపాలని సూచించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమం ముసుగులో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిందని అన్నారు.

# వేడుకగా కలశాల ప్రతిష్ఠ



చోడవరం, విజయభాను న్యూస్ : చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో గోపురాలు ప్రారంభోత్సవం, కలశాల ప్రతిష్ఠ వేడుకగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, విజయలక్ష్మి, జయదేవ్, గౌతమి దంపతులు యాగశాలలో పూజలు చేశారు. వీటిని సంప్ర దాయంగా తలపై పెట్టుకుని ఆలయానికి తీసుకొచ్చారు. ఉదయం రాజగోపురం, గాలి గోపురాన్ని ధర్మశ్రీ ప్రారంభించారు. అనంతరం గోపురాలపై కలశాలను ప్రతిష్ఠించారు.

# ఎన్టిపిసి బాల సాధికారతి మిషన్ వర్క్ షాప్ ముగింపు

## ముఖ్య అతిథిగా ఎంపీ భీశెట్టి హాజరు




పరవాడ (విజయభాను న్యూస్) : ఎన్టీపీసీ సింహాద్రిలో బాలిక సాధికారత మిషన్ (జి ఇ ఏ మ్ )- 2023 వర్క్షాప్ ముగిసింది

ఎన్టీపీసీ యొక్క ప్రధాన సీయా ఎస్ ఆర్ చొరవ, బాలిక సాధి కారత మిషన్ (జిఈఏం )వర్క్షాప్ ఎన్టీపీసీ సింహాద్రిలో 12 మే 2023న ప్రారంభమై 8 జూన్ 2023న ముగిసింది. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి అతిథిగా హాజరైన వైభవం గుర్తించబడింది.సంజయ్ కుమార్ సిన్హా (ప్రాజెక్ట్ హెడ్, సింహాద్రి) ఈ సందర్భంగా గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యురాలు, అనకాపల్లి డాక్టర్ బి వి సత్యవతిని స్వాగతించారు మరియు జీ ఈ ఎమ్ ప్రోగ్రామ్ యొక్క మొత్తం భావన మరియు దాని నిర్మాణాలను వివరించారు. ఈ 4 వారాల ప్రయాణంలో నిమగ్నమైన దానిలోని భాగస్వాములు మరియు ఎన్టీపీసీ ఉద్యోగులందరూ ఈ జ్ఞాపకాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఏ న్టీపీసీ సింహాద్రి తన మూడవ సంవత్సరం జీ ఈ ఎమ్ ప్రోగ్రామ్తో ఈ మిషన్ పట్ల అత్యంత అంకితభావంతో ఉందని కూడా ఆయన పేర్కొన్నారు.

120 మంది జీ ఈ ఎమ్ గర్ల్స్ చేసిన 4 వారాల ప్రయాణాన్ని హైలైట్ చేస్తూ ఒక వీడియో కూడా ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌరవనీయులైన పార్లమెంట్ సభ్యురాలు, అనకాపల్లి డా. బి.వి.సత్యవతి స్వీయ-ఆధారపడటం యొక్క ప్రాముఖ్యతను మరియు ఒక ఆడపిల్లకు విద్యను అందించడం వలన దేశానికి విద్యాబోధన ఎలా జరుగుతుందనే దానిపై ఉద్ఘాటించారు. మీ జీవితంలోని సవాళ్లను స్వీకరించి, వారి అభ్యాసాల నుండి ఎదగాలని ఆమె పాల్గొనే వారందరినీ ప్రోత్సహించింది. నిరుపేద బాలికలు తమ జీవితాల్లో సాధికారత మరియు స్వాతంత్ర్యం పొందేందుకు ఎన్టిపిసి సింహాద్రి అటువంటి అభ్యసన మరియు పోషణ వేదికను అందించడంలో వినయపూర్వకమైన ప్రయత్నాలను కూడా ఆమె ప్రశంసించారు.. ఈ కార్యక్రమం తర్వాత "బేటీ బచావో, బేటీ పఢావో", "రైతుల జీవితం &పోరాటం" మరియు జాతీయ సమైక్యత వంటి ముఖ్యమైన అంశాలపై నృత్యం, గానం, ఆత్మరక్షణ మరియు స్కిట్ల రూపంలో తీవ్రమైన అద్భుతమైన ప్రదర్శనలు జరిగాయి. వారి సృజనాత్మకతను పెంపొందించడానికి, మానసిక, సామాజిక మరియు భావోద్వేగ ఎదుగుదలకు పదును పెట్టడానికి మరియు నేర్చుకోవడాన్ని ఉత్తేజకరమైన, ఆకర్షణీయమైన మరియు ప్రభావవంతమైన అనుభవంగా మార్చడానికి బాలికలను ప్రేరేపించిన చొరవను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ప్రత్యేకమైన వ్యూహాత్మక సి ఎస్ ఆర్ చొరవ ద్వారా, ఎన్ టి పి సి ప్రతి అమ్మాయికి అవసరమైన విద్య, ఆరోగ్యం మరియు స్వీయ-రక్షణ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం మరియు వారి ప్రతిభ మరియు సామర్థ్యాలను ప్రదర్శించడానికి పిల్లలకు ఒక గదిని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. వర్క్షాప్లోని విద్యార్థులు తమ నెల రోజుల అనుభవాలను వారి తల్లిదండ్రుల నుండి టెస్టిమోనియల్లతో పంచుకున్నారు. ఎన్ టి పి సి సింహాద్రి పార్లమెంటు సభ్యురాలు అనకాపల్లి డా. బి వి సత్యవతిని ఈ మహత్తర మిషన్ను ప్రోత్సహించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి తనకు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి సత్కరించారు.కార్యక్రమం భారమైన హృదయంతో ముగిసింది, కానీ జిఇఎం ప్రోగ్రామ్లోని ప్రతి ఆడపిల్లలో రూపాంతరం చెందిన విశ్వాసాన్ని చూసినందుకు గర్వించదగిన అనుభూతితో ముగిసింది. హెచ్ఆర్ హెడ్ సింహాద్రి శ్రీమతి రుమా డి శర్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ బి.రామారావు (చీఫ్ జనరల్ మేనేజర్, వి పి జీ -3), డి పి పాత్ర జీ ఎమ్ ఓ అండ్ ఎమ్), అన్ని జీ ఎమ్ లు, సింహాద్రి ఉద్యోగులు, శ్రీమతి. అంజు సిన్హా (అధ్యక్షుడు, దీపికా లేడీస్ క్లబ్) ప్రిన్సిపాల్, దీపికా లేడీస్ క్లబ్ మరియు సి ఎస్ ఆర్ బృందం సభ్యులు కూడా పాల్గొన్నారు.

# మన్యం వీరులకు స్మృతివనం

## ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర వెల్లడి



గంటం దొరకు నివాళులర్పిస్తున్న రాజన్నదొర

సాలూరు విజయభాను న్యూస్ : భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన గిరిజన యోధులకు స్మృతివనం ఏర్పాటు చేయస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర తెలిపారు. గంటం దొర వర్ధంతి సందర్భంగా సాలూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వదిలిన బాణం గంటం దొర అన్నారు. ఆయన సోదరుడు మల్లుదొర కూడా గిరిజనుల కోసం పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. మన్యం వీరుల కోసం స్మృతివనంతో పాటు మ్యూజియం నిర్మించి గిరిజన ఆచారాలు, సంస్కృతీ సంప్రదాయాలు నేటితరానికి తెలియ జేయడమే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. నాయకులు వి.అప్పలనాయుడు, సూరిబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

## - ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించండి
## - అనుబంధ విభాగాల సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ అనుబంధ విభాగాల ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యలయంలో మూడు రోజులుగా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జిలు,జిల్లా అధ్యక్షులుతో వరుసగా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా పార్టీ ఎస్సీ విభాగం సమావేశం ఆ విభాగ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, ఎమ్మెల్యే అనిల్ కుమార్ నేతృత్వంలో విజయసాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది.వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ఎస్సీ విభాగానికి నలుగురు అధ్యక్షులు ఉండగా మరో అధ్యక్షుడుగా రెల్లి సామాజీక వర్గానికి కూడా పదవి ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాష్ట్ర స్థాయి ఎస్సీ మహాసభ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేయ్యాలి అన్నదాని పై మెజారిటీ నాయకులు విజయవాడలో ఏర్పాటు చెయాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ దళితులకు ఈ ప్రభుత్వంలో పెద్దఎత్తున సంక్షేమ పధకాలు అందుతున్నాయని అన్నారు. దళితులకు ఎటువంటి లబ్ధి చేకూరుతుందో ఇంటింట ప్రచారంలో ప్రతి దళితుడుకి వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ కొసం పని చేసే ప్రతి ఒక్కరికి పార్టీలో పదవులు అవకాశాలు రాకపోవచ్చని వారికి కూడా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. స్థానికంగా గ్రూపు రాజకీయాలను ఆస్కారం లేకుండా పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎమ్మెల్యే,సమన్వయ కర్తలతో సమన్వయం చేసుకొని పార్టీ కోసం పని చేయాలని అన్నారు. పార్టీ జోనల్,జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చెయాలని కోరారు.అందుకోసం ఎమ్మెల్యే ,సమన్వయకర్తలతో వచ్చే సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విభాగ అధ్యక్షుల్లో ఒకరైన జూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వంలో ఈ నాలుగేళ్ల కాలంలో 1.7 కోట్లు కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.53,919 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు..దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులకు ఏపీ లో ఎక్కవ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు..వైఎస్ఆర్ సిపికి మొదటి నుంచీ దళితులు కుడి భుజంగా నిలుస్తున్నారని చెప్పారు. మరో అధ్యక్షుడు ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ దళితులు అందరూ ఐక్యంగా ఉండి మళ్ళీ మళ్లీ జగన్ ని ముఖ్యమంత్రి చేయటమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికోట్టాలని పిలుపునిచ్చారు.

**రైతులకు చేసిన మేలును వివరించండి..**

అనంతరం రైతు విభాగ అధ్యక్షుడు నాగిరెడ్డి నేతృత్వంలో రైతు విభాగ సమావేశం జరిగింది. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాబోవు 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. రానున్న ఎన్నికలకు తొమ్మిది నెలల సమయం మాత్రమే ఉందని, దీంతో వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే నియోజకవర్గ, మండల రైతు విభాగం కమిటీలను ఏర్పాటు చేసి సభ్యులను నియమించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కవగా పండిస్తున్న మిర్చిబోర్డును గుంటూరులో ఏర్పాటుపై కేంద్రం మీద ఒత్తిడి తీసుకొద్దామని అన్నారు. పరిష్కారం కాని రైతుల సమస్యలను తన దృష్టికి తీసుకోస్తే కేంద్రం దృష్టికి తీసుకేళ్తానని చెప్పారు.. అలాగే కార్మిక విభాగ అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వం అని చెప్పారు.. కార్మికులు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు.. కార్మిక సంఘాలను సంఘటితం చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపుకు కృషి చెయాలని కోరారు. చివరగా గిరిజన విభాగ అధ్యక్షుడు ఎం.హనుమంత్ నాయక్ నేతృత్వంలో గిరిజన విభాగ సమావేశం జరిగింది..ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి గారు మాట్లాడుతూ మైదాన ప్రాంతంలో గిరిజనులకు పార్టీ పదవులను తగ్గించి గిరిజనలు ఎక్కువ శాతం ఉన్న ప్రాంతాలలో ఎక్కువ పదవులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుందామని చెప్పారు..44 అసెంబ్లీ స్థానాలలో గిరిజనలు ప్రభావితం చేస్తున్నారని, ప్రభుత్వం నుండి గిరిజనులకు అందుతున్న లబ్ధిని ఇంటింటికీ కార్యక్రమంలో ప్రతి గిరిజనుడుకీ వివరించాలని కోరారు.. అనుబంధ విబాగాల అధ్యక్షులు, జోనల్ ఇంచార్జిలు,జిల్లా అధ్యక్షులు అభిప్రాయాలను తెలుసుకున్నారు..



## సి.ఎం.ఆర్. జ్యూయలరీ ఎక్స్ క్లూజివ్ షోరూమును ప్రారంభించిన పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : ఆంధ్రప్రదేశ్లో అతిపెద్ద రీటైల్ మాల్ గ్రూప్ సి.ఎం.ఆర్. టెక్ట్సైల్స్ అండ్ జ్యూయలర్స్ వారు సుఖన్య థియేటర్ ఎదరుగా, గోపాలపట్నంలో తమ ఎక్స్ క్లూజివ్ జ్యూయలరీ షోరూమును ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ గుడివాడ అమర్నాథ్ గారిచే ఘనంగా ప్రారంభోత్సవం చేయటం జరిగింది. అన్నంరెడ్డి ఆదిప్ రాజ్ సిల్వర్ విభాగంను, పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) చే మొదటి అంతస్తులో గల వెడ్డింగ్ జ్యూయలరీ, డైమండ్ జ్యూయలరీ, యాంటిక్ జ్యూయలరీ విభాగాలను ప్రారంభించటం జరిగినది. సి.ఎం.ఆర్. గ్రూప్ ఫౌండర్ - చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గోపాలపట్నంలో అతిపెద్ద బంగారు ఆభరణాల ఎక్స్ క్లూజివ్ షోరూమును ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ డబుల్ ధమాకా ఆఫర్ను గ్రాము బంగారంపై రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ మరియు ఎంత బంగారం కొనుగోలు చేస్తే అంత వెండి ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి శైలికి తగ్గట్టుగా ప్రాచీనత నుండి ఆధునికత వరకు అన్ని రకాల ఆభరణాలు ఇక్కడ అందుబాటులో ఉంచామని వెల్లడించారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, స్థానిక ఎమ్మెల్యే గణబాబు, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదిప్ రాజ్, గౌరవ మేయర్ హరి వెంకట కుమారి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు వారిని సి.ఎం.ఆర్. డైరెక్టర్ మావూరి హేమ హారిక గారు జ్ఞాపికను అందించి సాలువ కప్పి సత్కరించారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గోపాలపట్నం ప్రాంతంలో ఇటువంటి అతిపెద్ద జ్యూయలరీ మాల్స్ ను ప్రారంభించటం తద్వారా ఈ ప్రాంతం మరెంతో అభివృద్ధి చెంది, స్థానిక ప్రజలకు ఉద్యోగ ఉపాది అవకాశాలు లభిస్తాయన్నారు.





# ఆగమోక్తంగా శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ

## జమ్ములో భక్తుల దర్శనార్థం శ్రీవారి సేవలు

జమ్ము / తిరుమల (విజయభాను న్యూస్): సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ,, 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించిన జమ్మూ లోని శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ ఆగమోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనార్థం శ్రీవారి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. శ్రీ వెంకటేశ్వర ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ చైర్మన్ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు, జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, శ్రీ రంజిత్ సింగ్ , రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు తదితరులు. ఆలయ సంప్రోక్షణకు విచ్చేసిన అతిధులకు శ్రీవారి దర్శనాన్ని చేయించి శ్రీవారి జ్ఞాపికలను టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి దంపతులు అందజేశారు.











# సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన అంబటి రాయుడు




తాడేపల్లి, **(విజయభాను న్యూస్)** : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు తాడేపల్లిలోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అంబటి రాయుడితో పాటు సీఎస్‌కే ఫ్రాంచైజీ ఓనర్ ఎన్.శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాథ్ కూడా సీఎం జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల తమ జట్టు గెలిచిన ఐపీఎల్ 2023 ట్రోఫీని సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా ఏపీలో క్రీడారంగం అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా క్రీడలను ప్రోత్సహించడానికి తాను ఆసక్తిగా ఉన్నట్లు సీఎం జగన్‌కు అంబటి రాయుడు వివరించారు. వారి సూచనల మేరకు పటిష్టమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఐపీఎల్‌లో అంబటి రాయుడు ప్రాతినిధ్యం వహించిన సీఎస్‌కే ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌ను మట్టికరిపించి, ఐదో సారి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌కు ముందు రాయుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఫైనల్ మ్యాచ్ ఆడి రాయుడు ఐపీఎల్ కెరీర్‌కు ముగింపు పలికాడు. కాగా, రాయుడు.. సీఎం జగన్ కలవడం ఇటీవలికాలంలో ఇది రెండోసారి. ఐపీఎల్ ఫైనల్‌కు ముందు కూడా రాయుడు ఓసారి సీఎంను కలిశారు. ఆ సందర్భంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడారంగంలో యువతకు అవకాశాలు, శిక్షణ తదితర అంశాలపై రాయుడు సీఎం జగన్‌తో చర్చించారు.

# యాగంతోనే ఏపీకి కేంద్రం నిధులు

## – దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ




అమరావతి (విజయభాను న్యూస్) : ఏపీలో ఇటీవల నిర్వహించిన లక్ష్మీ రాజశ్యామల యాగం చేసిన ఫలితంగా అనుకూల పరిస్థితులు వచ్చాయని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు.

ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న నిధులు ఇప్పుడే వచ్చాయన్నారు. రాష్ట్రానికి నిధుల వరద అని మీడియాలో కథనాలు వచ్చాయని.. ఇది యజ్ఞఫలితమనే చెప్పటానికి దేవదాయశాఖ మంత్రిగా చొరవ తీసుకుంటున్నానని ఆయన వెల్లడించారు. శ్రీశైల క్షేత్రంలో కుంభాభిషేకం చేసేందుకు సంకల్పించినా ఉష్ణోగ్రతలు, వివిధ పరిస్థితుల కారణంగా వాయిదా వేశామని ఆయన పేర్కొన్నారు. ఆలయాల ఆస్తుల అక్రమణ, లీజు గడువు ముగిసినా అన్యాక్రాంతం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు వీల్లేకుండా చట్ట సవరణ చేశామన్నారు మంత్రి కొట్టు సత్యనారాయణ..

# సముద్రాలను సంరక్షించుకోవాలి

## ఏయూ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : సముద్రాలను సంరక్షించాల్సిన బాధ్యతను యువత గుర్తించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ప్రపంచ సముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బీచ్‌రోడ్డులో తీరప్రాంత శుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులతో తీరంలో పేరుకున్న వ్యర్ధాలను ఏరివేసారు. ఏయూ విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులతో పాటు నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన జాతీయ సేవా పథకం వలంటీర్లు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కె బీచ్ నుంచి వైఎంసిఏ వరకు సాగర తీరంలో పేరుకుపోయిన దాదాపు 55 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులు ఏరివేసి జీవీఎంసీకి అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ విభాగాధిపతి ఆచార్య పి.జానకీరామ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచ్యా ఎస్.హరనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వారందరికీ జగనన్న ఆణిముత్యాల పేరుతో ప్రోత్సహకాలు: మంత్రి బొత్స

విజయవాడ: ఏపీలో ఈనెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నట్టు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అలాగే, జూన్ 12 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న విద్యాకానుక పంపిణీ చేయనున్నట్టు బొత్స స్పష్టం చేశారు. కాగా, మంత్రి బొత్స గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'జగనన్న విద్యాకానుక ఒక్కొక్క కిట్‌కు రూ.2500లకు పైగా ఖర్చు అవుతుంది. పల్నాడు జిల్లా క్రోసూరులో జగనన్న విద్యాకానుక కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా 40లక్షల మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక అందనుంది. టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పేరుతో ప్రోత్సహకాలు ఉంటాయి. అలాగే, జూన్ 28వ తేదీన సీఎం జగన్ చేతుల మీదుగా అమ్మఒడి కార్యక్రమం జరుగనుంది. నాడు–నేడు మొదటి ఫేజ్‌లో పూర్తి అయిన పాఠశాలలకి డిజిటల్ విద్య అందనుంది. ఈనెల 12 నుంచి పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ప్రారంభిస్తాం. 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు. ప్రతీ మండలానికి రెండు జూనియర్ కళాశాలులు. ఇందులో ఒక జూనియర్ కాలేజీ కేవలం విద్యార్థునులకి మాత్రమే.

# సముద్రాల సహజత్వాన్ని కాపాడుకుందాం

## – జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు




విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : సముద్రాల సహజత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి సన్యాసిరావు తెలిపారు. గురువారం ఆయన విశాఖ ఆర్కే బీచ్ లో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో "వరల్డ్ ఓషన్స్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సముద్రాల సహజత్వాన్ని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరు లేనిదే జీవం లేదని అలాగే సముద్రం లేనిదే హరిత భూమి లేదన్నారు.

భూమి ఉపరితలంపై మూడు భాగాలు నీరు నిండి ఉందని, సముద్రాల ద్వారా 70% ఆక్సిజన్ లభిస్తే, అడవుల వలన 28% ఆక్సిజన్ లభిస్తుంది అన్నారు. భూమిపై ఉష్ణోగ్రతను తగ్గించేందుకు సముద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. నేడు సముద్రాలు ఎంతో కలుషితమవుతున్నాయని అందులో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే అధికంగా ఉన్నాయని, సముద్రాన్ని నమ్ముకుని ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారని, ప్రపంచంలో ఉష్ణోగ్రత పెరుగుదల వలన ఇప్పటికే కొన్ని జీవులు అంతరించిపోయి సముద్ర గర్భంలో కలిసిపోయాయని, సముద్ర చట్టాల సమన్వయంతో ప్రతి ఏటా జూన్ 8వ తేదీన "వరల్డ్ ఓషన్స్ డే" జరుపుకుంటున్నామన్నారు.

అందువలన ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సముద్రాలు కలుషితం అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయ లక్ష్మి, జివిఎంసి ఏఎంవోహెచ్ డాక్టర్ రాజేష్, క్లస్టర్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, చందా శ్రీనివాస రావు, మార్కెటింగ్ హెడ్ బి ఉదయ కుమార్, మనం–వనం డైరెక్టర్ శారదా దేవి, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులను కలిసిన సీఎం జగన్, తెదేపా అధినేత చంద్రబాబు

గుంటూరు: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా హజ్ యాత్రికులు ప్రార్థనలు చేయాలని సీఎం జగన్ కోరారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులోని మదర్సాకు విచ్చేసిన సీఎం.. హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులను కూడా వారితో పాటు పంపిస్తున్నామని సీఎం చెప్పారు.

అల్లా దీవెనలు రాష్ట్రంపై ఉండాలని హజ్ యాత్రికులతో కలిసి సీఎం జగన్ నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్యేలు రోశయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

### హజ్ యాత్రికులకు చంద్రబాబు శుభాకాంక్షలు

తెదేపా అధినేత చంద్రబాబు సైతం హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. నంబూరు మదర్సాలో హజ్ యాత్రికులను కలిశారు. చంద్రబాబుతో పాటు హజ్ యాత్రికులను కలిసేందుకు వచ్చిన తెదేపా నేత ధూళిపాళ్ల నరేంద్రను పోలీసులు మదర్సా ప్రధాన ద్వారం వద్దే అడ్డుకున్నారు. ముస్లింలకు తప్ప ఇతరులకు లోనికి ప్రవేశం లేదని స్పష్టం చేశారు.

# వనరులను సద్వినియోగం చేసుకోవాలి

## – ఐఎంయూ, సెమ్స్ ను సందర్శించిన పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు



విశాఖపట్నం /సబ్బవరం (విజయభాను న్యూస్) : సబ్బవరంలోని ఇండియన్ మారీటైం యూనివర్శిటీ (ఐఎంయూ) క్యాంపస్ తో పాటు, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారీ టైం అండ్ షిప్ బిల్డింగ్ (సీఈఎంఎస్) లను విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్ పర్సన్ డా ఎం. అంగముత్తు గురువారం సందర్శించారు. పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు సెమ్స్, మరియూ ఐఎంయూ ఫ్యాకల్టీ , విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని సంస్థల ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఐఎంయూ, సెమ్స్ మేనేజ్ మెంట్ లకు చైర్మన్ అంగముత్తు పలు సూచనలు చేశారు. ఐఎంయూ , సెమ్స్ సిలబస్ ను అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోలార్ పవర్ లో ఎంఓయూలు కుదుర్చుకోవాలని , పోర్ట్ మేనేజ్ మెంట్ సాఫ్ట్ వేర్ ను రూపొందించాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, పోర్టు, డీసీఐలో ఉన్న ఇంటర్న్ షిప్ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వీటి వలన సంస్థ అభివృద్ధితో పాటు దేశం పురోభివృద్ధి చెందుతుందని పోర్టు చైర్మన్ వెల్లడించారు. ఐఎంయూలో విద్యార్థులు ఉండేందుకు హాస్టల్ సౌకర్యాలను మెరుగు పరచాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అవసరమైన బుక్స్, జర్నల్స్ తో కూడిన లైబ్రరీ ఏర్పాటుకు విపీఏ సహకరిస్తుందని డిజిటల్ సౌకర్యాన్ని కల్పింస్తుందని ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ హామీ ఇచ్చారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు .ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com